శంభో మహాదేవ

ఆదాయం : 02
వ్యయం: 08

# రాశిఫలాలు

గౌరవం: 01
అ గౌరవం: 07

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**మేషరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కారం అవుతాయి. వివాహాది శుభకార్యా విషయాలు ఓ కొలిక్కి వస్తాయి. గురుగ్రహ అనుకూల ప్రభావం చేత సమాజంలో స్థాయి పెరుగుతుంది. విద్య, ఉద్యోగ విషయాలలో అభివృద్ధి ఉంటుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగము లభిస్తుంది. Job Satisfaction ఉంటుంది. గతంలో చేసిన అప్పులను తీర్చి వేస్తారు. గురుడు జన్మరాశి యందు సంచారం, తదుపరి వృషభరాశి యందు సంచారం, శని తుల, కన్యారాశి సంచారము, కేతువు ద్వితీయంలో రాహువు అష్టమ స్థాన సంచారము, సూర్యచంద్ర గ్రహణములు గురు, శుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలను నిర్దేషిస్తున్నాయి. కుటుంబం కొరకు అధికంగా ధనం ఖర్చు అవుతుంది. ఏదో ఒక ఖర్చు తగ్గించుకుందాం అని మీరు ప్రయత్నాలు చేసినా సఫలీకృతం కాలేరు. విచిత్రమైన విషయం ఏమిటంటే అవసరం ఏర్పడినప్పుడు డబ్బు ఏదో ఒక రూపంలో వస్తుంది. అవసరం లేనప్పుడు డబ్బు ఏ రూపంలోనూ రాదు. కొన్ని పెళ్లి సంబంధాలు దగ్గరకు వచ్చి వెళ్ళి పోతాయి. ఆటుపోట్లు ఏర్పడిన చివరకు మంచి సంబంధం కుదురుతుంది. ఆధ్యాత్మిక రంగంలో రాజకీయాలు కొన్ని చేదు అనుభవాలకు కారణం అవుతుంది. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. కొన్ని విషయాలలో మీరు తీసుకున్న నిర్ణయాలు ప్రతికూల ఫలితాలు ఇస్తాయి. పొరపాటు నిర్ణయాలు తీసుకున్నందుకు మిమ్మల్ని మీరే నిందించుకుంటారు. కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, సబ్ కాంట్రాక్ట్‌లు మొదలైనవి లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు ప్రారంభంలో ఆటంకాలు ఎదురైనా వ్యాపారం వృద్ధి చెందుతుంది. సామాజికంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల సంతానవిషయమై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తారు. అధికంగా ఖర్చు చేయవల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ రకమైన ఖర్చులు భవిష్యత్తులో మీకు ఉపయోగపడతాయి. సంతానానికి బంగారుబాట అవుతాయి. వారసత్వపు హక్కులు గుర్తించబడతాయి. వారసత్వంగా రావలసిన స్థిరచరాస్తులు మీకు అందుతాయి. బంగారం, వెండి, జాతిరత్నాలు మొదలైన వ్యాపారాలు బాగుంటాయి. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని మీరు లాభపడతారు. పూలు, పండ్ల వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారాలు పసుపు, మిర్చి, పత్తి, అపరాలు, మొదలైన వ్యాపారాలు ఈ రాశి వారికి ఈ సంవత్సరము లాభిస్తాయి. నైతిక ధర్మాన్ని అనుసరించి మానవీయకోణంలో ఆలోచించి బాధ్యత వహించి. ఓ శుభకార్యాన్ని నెరవేరుస్తారు. ఓ కుటుంబాన్ని ఆదుకుంటారు. ఇంట్లో అప్రశాంతత వాతావరణం, చిల్లర తగాదాలు కలిసిరావు. పైగా మీ తగాదాల ప్రభావం పిల్లల మీద పడి అవకాశం ఉంది. అందువల్ల కష్టమైన, నిష్ఠూరమైన కోపానికి ఎక్కడ తావివ్వద్దు దూరప్రాంతంలో ఉన్న మీ సన్నిహిత వర్గానికి, రక్త సంబంధీకులకు మీ తెలివితేటలతో మేలు చేస్తారు. వాళ్ళ డబ్బులతో వాళ్ళ పేరు మీద ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేస్తారు. వాటి విలువ ఇక్కడ రెట్టింపు అవుతుంది. మీ బంధువులలో మీ నిజాయితీని ప్రశంసించబడుతుంది. ఏదో విధంగా పరిస్థితులు కలిసి రాక పోతే! మీ రూపాయే పోగొట్టుకుంటారు గానీ, ప్రక్కవాళ్ళ తల మీద చేయి పెట్టరు.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఈ రకమైన సంఘటనలు భవిష్యత్తులో మీకు లాభిస్తాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా చిన్నచిన్న ఉద్యోగాలు చేసినా... మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది. ఏదో ఒక మంచి ఉద్యోగాన్ని మంచి స్థానాన్ని సాధించగలుగుతారు. రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. కొంతమంది ముఖ్యమైన రాజకీయ నాయకులతో విభేదాలు ఏర్పడినా మీదే పై చేయి అవుతుంది. జీవితంలో స్థిరపడినటువంటి సంతానాన్ని చూసి సంతోషపడతారు. వంశవృద్ధి ఉంటుంది. (మనవళ్ళు, మనుమరాళ్ళు) వాళ్ళకోసం మరింత ఉత్సాహంగా శ్రమిస్తారు. ఆస్తుల విలువ పెంచుతారు. ఉత్సాహంగా కొన్ని సామాజిక కార్యక్రమాలు ప్రారంభిస్తారు. లేక వాటి బాధ్యత తీసుకుంటారు. నిజాయితీతో కూడిన మీ సేవలు అందరిలో ప్రశంసించబడతాయి. ఒరిగిపోయిన ఒక జీవి జ్ఞాపకాలు పదేపదే వేధిస్తాయి. భగవంతుని నిర్ణయాన్ని మీరు జీర్ణం చేసుకోలేరు. ఆధ్యాత్మిక భావాలు మీ ఆవేదనకు అడ్డుకట్ట వేయలేవు. మీరు అభిమానంచి ప్రేమించే వ్యక్తులు అభివృద్ధి చెందుతారు. అదే విధంగా కొంతకాలం మీకు దూరంగా ఉంటారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంబంధమైన సంస్థలు మంచి ప్రఖ్యాత వహిస్తాయి. సామాజిక కారణాల వల్ల విద్యా సంస్థలకు కొన్ని సందర్భాలలో మంచి, కొన్ని సందర్భాలలో చెడు జరుగుతుంది. అయితే సంస్థల గుడ్‌విల్ దెబ్బ తినే అవకాశం లేదు. వాటి గుడ్‌విల్ యధాతధంగా ఉంటాయి. ఏది ఏమైన నరదృష్టి, మీ పట్ల వ్యతిరేకత అపనిందలు, చెడు ప్రచారం చేసే వాళ్ళు ఉంటారు. ఈ విషయంలో తగిన జాగ్రత్త వహించండి. ఎవరిని అతిగా నమ్మవద్దు. నిత్యం నాగసింధూరాన్ని ధరించండి. కీళ్ళనొప్పులు, పాదాల నొప్పులు, ఎలర్జీ సమస్యలు, ఇ.యన్.టి. సమస్యలు ఇబ్బంది పెడతాయి. ప్రకృతి వైద్యాల పట్ల, వనమూలికల పట్ల ఎక్కువగా ఆకర్షితులవుతారు. అందుకు సంబంధించిన గ్రంధాలను ఆసక్తిగా పరిశీలిస్తారు. పట్టు వదలని విక్రమార్కుడిలాగా మూర్ఖులైన వారిని సరైన దారిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు విఫలం అవుతాయి. ఇందువల్ల సమయం, ధనం వృధా అవుతాయి. తరతమ భేదం పాటించకుండా కొంతమంది వ్యక్తులను వాళ్ళ ఖర్మకు వదిలివేయటమే చెప్పదగిన సూచన. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. కఠినమైన కొన్ని సమస్యలను మీ వాక్చాతుర్యంతో పలుకుబడితో పరిష్కరించగలుగుతారు. ఇందువల్ల మీకు మీ వర్గానికి విశేషమైన మేలు జరుగుతుంది. స్నేహము అనెడి మూడు అక్షరముల మెత్తటి మాట. అప్యాయత అనురాగాలకు దీర్ఘకాలిక జ్ఞాపిక అవుతుంది. స్నేహంలో ఉన్న నమ్మకమే! నయవంచనకు ఆశ్రిత పక్షపాతానికి కారణమై నమ్మిన వాళ్ళను నడియేట్లో ముంచుతుంది. కనుక గుడ్డిగా ఎవరిని నమ్మకుండా ప్రతి విషయంలోనూ అనుమానాస్పద దృష్టి అవసరము. సాంస్కృతిక క్రీడారంగాలలో మీ ప్రతిభాపాటవాలు గుర్తింపుకు నోచుకుంటాయి. అదే సమయంలో నీచరాజకీయాలు చోటు చేసుకోవడం మీ మనోవేదనకు, వైరాగ్యానికి కారణం అవుతుంది. కార్యాలయంలో సమర్ధవంతంగా పనిచేస్తున్న మీరు మంచి కోసం కొన్ని సంస్కరణలు మార్పులు చేస్తారు. సోమరిపోతులు అయిన వారికి మీ ఉత్తుర్వులు నచ్చవు. చట్టంలో ఉండీ లొసుగులను ఉపయోగించుకొని మిమ్ములను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తారు. చివరికి మీ నిజాయితీనే గెలుస్తుంది. సమాజంలో ఉన్నటువంటి ఇలాంటి అనారోగ్య పరిస్థితులు, కులమత వర్గ ప్రాంతీయ ద్వేషాలు అగ్నిజ్వాలలుగా సమాజాన్ని ఆవరించడం మీరు భరించలేని అంశంగా మారుతుంది. కృషికి, సామర్ధ్యానికి కాని కాలం దాపురించందని సమర్ధించుకుంటారు. మనస్సులో భావాలు ఏ విధంగా ఉన్నా నలుగురు నడిచిన దారిలోనే నడుస్తారు. మీ అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా కొన్ని ముఖ్యమైన పత్రాల మీద సంతకాలు చేస్తారు. జలసంబంధమైన, నూనె సంబంధమైన, ఖనిజ సంబంధమైన వ్యాపార విషయ వ్యవహారాలు

Copyright © 2012 mulugu.com All Rights Reserved

లాభిస్తాయి. మీకు వచ్చిన లాభాలలో కొంతశాతం సామాజిక, ఆధ్యాత్మిక విషయాల కొరకు ఖర్చుపెడతారు. మీ దగ్గర లంచాలు తీసుకున్న వాళ్ళు అవినీతి గురించి మాట్లాడటం మీకు చెప్పరాని ఆనందం కలిగిస్తుంది. అనుకోకుండా పిల్లల విషయంలో ఖర్చులు వచ్చి పడతాయి. వాళ్ళ అభివృద్ధి కోసము ఖర్చుపెట్టక తప్పదని తెలుసుకుంటారు. కష్టమైన బాధ్యతలను విస్మరించకూడదని నిర్ణయించుకుంటారు. చాలా సందర్భాలలో తప్పించుకోవడానికి అవకాశం ఉన్నా..ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలన్నీ సమర్ధవంతంగా ఎదుర్కొంటారు. నైతిక ధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. పాలఉత్పత్తులు తత్‌సంబంధమైన వ్యాపారాలు చేసే వారికి కాలం అనుకూలంగా ఉంది. వ్యాపారాన్ని మరింత విస్తరింపచేస్తారు. రాజకీయ పరమైనటువంటి పదవి లభించే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసిస్తారు. అలంకరణకు సంబంధమైన సామాగ్రి అందుకు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు, బ్యూటీపార్లర్స్, మందుల వ్యాపారం, మద్యం వ్యాపారం లోహములకు సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. అయితే సగానికి పైగా లాభాలను పెట్టుబడి రూపంలో చూసుకోవల్సి వస్తుంది. ఏది ఏమయిన ఈమాత్రం లాభపడటం మంచిదని సంతోషిస్తారు. అనవసరమైన ఆలోచనలు చేసి మనస్సు చెడగొట్టుకోరు. అత్యాశకు దూరంగా ఉంటారు. పుస్తకపఠనం పట్ల ఆసక్తి కలగి వుంటారు. తెలియని విషయాలు తెలుసుకోవడానికి అన్యభాషలు నేర్చుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. నూతన వాహన యోగ్యత, గృహయోగ్యత ఈ సంవత్సరము ఏర్పడతాయి. చిరకాల కల సాకారం అవుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. స్థిరాస్తులకు సంబంధించిన పేచీలు ఉద్యోగ సంబంధమైన చికాకులు. కోర్టు తీర్పుల వల్ల మీకు అనుకూలంగా సానుకూల పడతాయి. అదే విధంగా విడిపోవాలని కోరుకునే దంపతులు చట్టరీత్యా శాశ్వతంగా విడిపోవడం జరుగుతుంది. కుటుంబ సంబంధమైన కలహాలు, భార్య వేధింపులు, కోర్టులు, పోలీస్ స్టేషన్లు మొదలైన వ్యవహారాలన్నింటికి తెరపడుతుంది. తాత్కాలిక ప్రశాంతత లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో వ్యాపార సంబంధమైన విషయాలలో లాభనష్టాల సమతుల్యత జాగ్రత్తగా పాటించవలసి వస్తుంది. వచ్చే లాభానికి, ఖర్చులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండదు. ఆ సమయంలో మరొక సంపాదన కోసం కష్టపడవలసి వస్తుంది. ఫలితం ఉంటుంది. ఇది కొద్దిరోజులు మాత్రమే ఉండే అసౌకర్యం. వ్యవసాయ సంబంధమైన భూములు ఒకచోట అమ్మి వేరొక చోట కొనుగోలు చేసే పరిస్థితి గోచరిస్తుంది. దూరప్రాంతంలో ఉన్న పరిచయస్తుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఇది మీకు ఎంతో ఊరట కలిగించే అంశం. విద్య, ఉద్యోగ సంబంధమైన విషయాలు, విదేశీయానం, గ్రీన్‌కార్డు, వివాహ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు ఈ సంవత్సరం ఫలిస్తాయి. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్థం బాగుంది. నిత్యం ఇంట్లో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయటం. శక్తికంకణం చేతికి ధరించడం చెప్పదగిన సూచన.

**మేషరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము ఎక్కువగా అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. వివాదాస్పదమైన విషయాలలో మీదే పై చేయి అవుతుంది. సహోదరీ వర్గంతో గాని, స్త్రీలతోగానీ విభేదాలు ఏర్పడతాయి. అవిప్రస్తుతం పరిష్కారదశకు రావు. జీవిత భాగస్వామితో సర్దుకుపోవడానికి మౌనపోరాటం చేస్తారు. విధిలేని పరిస్థితులలో కొంతమంది విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అవివాహితులైన వారికి వివాహ కాలం. ఈ సంవత్సరము వివాహం అవుతుంది. పునః వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ఇది అనుకూలమైన సంవత్సరము. పోటీ పరీక్షలలో విజయం

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

సాధిస్తారు. మంచి ఉద్యోగము లభిస్తుంది. వ్యాపార రంగంలో ఉన్నవారికి చాలా అనుకూలంగా ఉంది. కుటుంబ బాధ్యతలలో పాలుపంచుకుంటున్నాం అన్న సంతోషం కలుగుతుంది. నమ్మిన వ్యక్తులు నమ్మక ద్రోహం చేస్తారు. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న విషయం మీ విషయంలో ఋజువు అవుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. కుటుంబ సభ్యులందరిని ఐకమత్యంగా ఉంచటంలో విజయం సాధిస్తారు. దీనివల్ల కొన్ని దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. మీ కుటుంబ విషయాలలో ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. పెద్దలు, వృద్ధులు ఎవరయితే ఉన్నారో! వాళ్ళ అభిమానాన్ని చూరగొనడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మికపరమైన మొక్కుబడులను చెల్లించుకుంటారు. ప్రేమ విషయాల పట్ల మీ వ్యతిరేకతను నిర్భయంగా తెలియజేస్తారు. సనాతన సాంప్రదాయాలను అనుసరిస్తారు. విలువైన వస్తువులను కొన్నింటిని కొనుగోలు చేస్తారు. మీ బంధువర్గంలో ఎవరితో తగ్గకుండా మీ స్థాయిని మీరు కాపాడుకుంటారు. విశ్వాసం లేని మనుషుల పట్ల మమకారం పెంచుకోవటం తప్పని తెలుసుకుంటారు. మీ చిరకాల కోరికలు కొన్ని నెరవేరుతాయి. కొన్ని స్థిరాస్తులను సంపాదించుకోగలుగుతారు. విద్యారంగంలో ఉన్నవారికి మరింత అనుకూలమైన ఘడియలు సూచిస్తున్నాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. ఆరోగ్యపరంగా మార్పు చేసిన వైద్య విధానాలు సానుకూల ఫలితాలు ఇస్తాయి. ఇష్టం లేని వ్యక్తులను మానసికంగా వదిలేయండి, వాళ్ళతో వివాదాలు అనవసరం. మానవత్వం లేని మనుషుల దగ్గర ఎంత మొత్తుకున్నా ప్రయోజనం శూన్యం. ప్రయాణాలలో జాగ్రత్త వహించండి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరము ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగిన సూచన. జ్యేష్ఠ కుమారుడు (లేక) జ్యేష్ఠ కుమార్తె పురోభివృద్ధి మానసిక సంతోషం కలిగిస్తుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

MULUGU.COM


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved